సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం । 12 । మే । 2024



మన అభ్యర్థులను గెలిపించండి
వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌లను పరిచయం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



మీ అభిమానం మరువలేను
అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం జగన్

కదం తొక్కిన కైకలూరు: కైకలూరు తాలూకా సెంటర్‌లో సీఎం జగన్ సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

కైకలూరు..

కదనోత్సాహం

కొల్లేరు కెరటం ఉప్పొంగినట్టు.. బిందువు బిందువు చేరి సింధువైనట్టు.. జగన్ సైన్యం తరంగంలా కదలిరాగా కైకలూరు జన సునామీని తలపించింది. తమ అభిమాన నేతను చూసేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. మండుటెండను సైతం లెక్కచేయకుండా జననేత రాక కోసం ఎదురుచూశారు. అడుగడుగునా మహిళలు నీరాజనాలు పట్టగా.. అంతటా జగన్నినాదం మార్మోగింది. కైకలూరులోని తాలూకా సెంటర్‌లో శనివారం సీఎం జగన్ నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. – కైకలూరు

జయహో జగన్

- అడుగడుగునా నీరాజనం
- మండుటెండను లెక్కచేయని వైనం
- సీఎం జగన్ సభకు పోటెత్తిన ప్రజలు
- కైకలూరులో సభ సూపర్ సక్సెస్

కైకలూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా కైకలూరులో సీఎం జగన్ నిర్వహించిన బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉదయం 10 గంటల నుంచే నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి అభిమానులు తరలివచ్చారు. తీన్‌మార్ డప్పులు, కేరళ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, తప్పటిగుళ్ల వంటి కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎండ తీవ్రత దృష్ట్యా మజ్జిగ, తాగునీటి ప్యాకెట్లను నాయకులు అందుబాటులో ఉంచారు. చంటి బిడ్డలతో సైతం మహిళలు హాజరయ్యారు. జగన్ పాటలకు మహిళలు నృత్యాలు చేశారు. కైకలూరులోని తాలూకా సెంటర్ వేలాది మంది అభిమానులతో నిండిపోయింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా అశేషంగా తరలివచ్చారు. తాలూకా సెంటర్ నుంచి గాంధీ బొమ్మ వరకు జనాలు కిటకిటలాడారు.

మధ్యాహ్నం 1.43 గంటలకు..

కైకలూరులోని భాష్యం స్కూల్ సమీప గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ నుంచి మధ్యాహ్నం 1.43 గంటల సమయంలో సీఎం జగన్ సభాస్థలికి బయలుదేరారు. మధ్యాహ్నం 2.11 గంటలకు తాలూకా సెంటర్‌లో సీఎం జగన్ ప్రసంగం ప్రారంభించారు. కైకలూరు సిద్ధమా అని అనగానే ప్రజలు ఒక్కసారిగా కేరింతలు కొట్టారు. చంద్రబాబును నమ్మారో కొండ చిలువ నోట్లో తలపెట్టినట్లే అని చెప్పగానే జనాలు చప్పట్లు కొట్టారు. తెలుగుదేశం మేనిఫెస్టోను చూపిస్తూ మళ్లీ కూటమితో వస్తున్న వీరిని నమ్ముతారా అని అనగా.. నమ్మం నమ్మం అంటూ ప్రజలంతా చేతులు ఊపారు. అక్కచెల్లెమ్మల కోసం ఇన్ని పథకాలు పెట్టిన ప్రభుత్వం ఎప్పుడైనా ఉందా.. అక్కా జరిగిందా.. చెల్లెమ్మా ఎప్పుడైనా జరిగిందా.. అని ప్రశ్నించినప్పుడు మహిళల నుంచి అపూర్వ స్పందన వచ్చింది. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరుతూ సీఎం జగన్ మధ్యాహ్నం 2.43 గంటలకు ప్రచారాన్ని ముగించారు. మధ్యాహ్నం 3.10 గంటలకు హెలీప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో పిఠాపురం వెళ్లారు. బహిరంగ సభలో ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు.



అడిగడిగో జగన్ మావయ్య..
చిన్నారి ఆనందోత్సాహం



మేమంతా మీ వెంటే..
జేజేలు పలుకుతున్న అభిమానులు



మా నమ్మకం నువ్వే జగన్.
యువత కేరింతలు

సునీల్, డీఎన్నార్‌లను గెలిపించండి

మంచివాడు.. సౌమ్యుడు డీఎన్నార్ అన్న ద్వారా మీకు మంచి జరుగుతుందని మనసారా తెలియచేస్తున్నాను. అన్నపై మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు సంపూర్ణంగా ఉంచాలని ప్రార్థిస్తున్నాను. అలాగే సునీల్ బీసీ కులానికి చెందిన వ్యక్తి. యువకుడు, ఉత్సాహవంతుడు, ఎంపీగా నిలబడ్డాడు. నా తమ్ముడైన సునీల్‌కు మీ చల్లని దీవెనలు ఉంటాయని ప్రార్థిస్తున్నాను అని సీఎం జగన్ అన్నారు.

పేదల కష్టం తెలుసు.. ప్రజల మధ్యనే ఉంటా..



ఏసీ రూముల్లో కూర్చుని రాజకీయాలు చేసే వ్యక్తిని నేను కాదు. పేదల కష్టం తెలిసిన వ్యక్తిని. ప్రజల మధ్యనే ఉంటాను. పోలవరాన్ని ఏటీఎంగా మార్చుకుని చంద్రబాబు దండుకున్నారని చెప్పిన ప్రధాని మోదీ ఇప్పుడు కూటమిలో భాగస్వామ్యమయ్యారు. మన జిల్లాలో ఎక్కడా బీసీ అభ్యర్థి లేరన్నట్టు కడప నుంచి ఎంపీ అభ్యర్థిని తీసుకొచ్చారు. కొల్లేరు వలస పక్షులు వచ్చి పోయినట్టు సూటు కేసుల డబ్బుతో వచ్చిన కూటమి నేతలు అలానే తిరిగి వెళతారు. కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్, నేనూ లోకల్. నేను ఢిల్లీలో, ఎమ్మెల్యే రాష్ట్రంలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం కష్టపడతాం. నిత్యం మీ వెంటే ఉంటాం. మీ సంక్షేమం కోసం 130 సార్లు బటన్ నొక్కిన సీఎం జగన్ కోసం, మా కోసం ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లూ నొక్కండి. 13న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లు వేసి మాకు విజయాన్ని చేకూర్చండి.
– కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎంపీ అభ్యర్థి, ఏలూరు

రెడ్‌బుక్ మడిచి పంచెలో పెట్టుకో..



కూటమి అభ్యర్థి రెడ్‌బుక్ పేరు చెప్పి భయపెడుతున్నాడు. అతను దానిని మడిచి పంచెలో పెట్టుకోవాలి. నాపై, నా కొడుకులపై కొల్లేరు చెరువులు, మట్టి దందా అని ఆరోపణలు చేస్తున్నావు. నీకు అసలు బుద్ధుందా ? మనిషి జన్మ ఎత్తావా ? అమెరికా, హైదరాబాద్ నుంచి డబ్బు సంచులు, సినీ హీరోలు, జబర్దస్త్ నటులను తీసుకొచ్చినా ఎవరూ కామినేనికి ఓట్లు వేయరు. నా హయాంలో నియోజకవర్గంలో 12 వేల ఇళ్లు ఇచ్చాం. విద్యుత్ సబ్‌స్టేషన్లు, దుంపలకోడు, సున్నంపూడి, పోతుమర్రులకు నీరు, కొల్లేటి పెద్దింట్లమ్మ వారధి నిర్మాణం, పాలిటెక్నిక్ కాలేజీ, అనివేటి మండపం, కైకలూరులో రుద్రభూమి ఇలా అన్నీ కట్టించాం. కామినేనీ నువ్వు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు చేయని డయాలసిస్ సెంటర్‌ను మేం ఏర్పాటు చేశాం. కామినేని మెడిటెక్ వంటి కుంభకోణాల్లో సంపాదించిన డబ్బును తీసుకుని ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి. – దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్యే

కొల్లేరు మిగులు భూములు పంపిణీ చేస్తాం

కొల్లేరు మిగులు భూముల పంపిణీ జరగాలంటే మళ్లీ తానే ముఖ్యమంత్రిగా రావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చెప్పిన మాట ప్రకారం ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించామని, అలాగే కొల్లేరు ప్రాంతంలో భూముల సర్వేను పూర్తి చేశామన్నారు. సర్వే రిపోర్టు రాగానే మిగులు భూములను ఇక్కడ ప్రజలకు పంపిణీ చేస్తామని, ఈ పంపిణీ కార్యక్రమానికి తానే స్వయంగా వస్తానని సీఎం జగన్ చెప్పారు. దీంతో కొల్లేరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



అవ్వ ఆశీస్సులు.. మనవడా నీకే మా ఓటు



ఉప్పొంగిన ఉత్సాహం.. చేతులు ఊపుతూ..



సంక్షేమ సారథికి జేజేలు.. బహిరంగ సభా ప్రాంగణంలో జయహో జగన్ అంటూ..



అభిమానం మెండుగా.. చెట్టుపై నుంచి చూస్తూ..



స్తంభం ఎక్కిన అభిమానం.. సీఎం జగన్‌ను చూసేందుకు

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



కలెక్టరేట్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎన్నికల అధికారులు

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్.నిర్మల్‌రాజ్ పరిశీలనలో పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ సంయుక్తంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నియోజకవర్గాల వారీగా ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు (పోలింగ్ పర్సనల్స్) మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, డిప్యూటీ తహసీల్దార్ ఎం.సన్యాసిరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పర్యవేక్షణ : పోలింగ్‌డే పర్యవేక్షణా విధానం (పీడీఎంఎస్), వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ బాధ్యతలను ఆయా బృందాలు నిబద్ధతతో నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఆదివారం జరిగే పోలింగ్ సామగ్రి పంపిణీ, పోలింగ్ ప్రక్రియపై ఆయన సమీక్షించారు.

నిబంధనలు మీరి టీడీపీ ప్రచారం

తణుకు టౌన్: ఎన్నికల ప్రచారానికి గడువు ముగిసినా గ్రామాల్లో టీడీపీ నాయకులు యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రచారం చేస్తున్నారు. తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం రాత్రి 7 గంటల సమయంలో ప్రచారం చేయడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఎస్సీ ప్రాంతంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్నికల సిబ్బంది గ్రామానికి చేరుకునేలోపు టీడీపీ నాయకులు ఇక్కడ నుంచి వెళ్లిపోయినట్టు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

13న స్థానిక సెలవు

ఏలూరు(మెట్రో): ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని కార్యాలయాలకు సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఖజానా, ఉప ఖజానా కార్యాలయం, అత్యవసర సేవల విభాగాలను మినహాయించినట్టు పేర్కొన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- 14.72 లక్షల మంది ఓటర్లు
- 1,463 పోలింగ్ కేంద్రాలు

భీమవరం/భీమవరం(ప్రకాశంచౌక్): జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆదివారం పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సామగ్రితో ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణలో ఏర్పాట్లను సిద్ధం చేశారు. జిల్లాలో 14,72,923 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జిల్లాల్లో 1,463 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు. 160 ఆర్టీసీ బస్సులు, 244 ప్రైవేట్ వాహనాలను వినియోగిస్తుండగా మరో 16 వాహనాలను రిజర్వ్‌లో పెట్టారు. ఆచంట నియోజకవర్గంలోని లంక గ్రామాల ఓటర్ల కోసం ప్రత్యేకంగా 12 బోట్లను సిద్ధం చేశారు. పీఓలు 1,659 మంది, ఏపీఓలు 1,659 మంది, ఓపీఓలుగా 6,521 మంది, 140 మంది సెక్టార్ అధికారులు, 282 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ ఏర్పాట్లను కలెక్టర్ సుమిత్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను సిద్ధం చేసినట్టు ఎస్పీ వేజెండ్ల అజిత తెలిపారు. ఆదివారం మధ్యాహ్నానికి పోలీసు సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని ఆమె చెప్పారు.



పెనుమంట్ర మండలం వెలగలేరులో పోలింగ్‌కు సిద్ధమైన కేంద్రం

రిసెప్షన్ కేంద్రాల వద్ద.. ఎన్నికల రిసెప్షన్ కేంద్రాల వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం భీమవరం, ఉండి నియోజకవర్గాలకు భీమవరం ఎస్ఆర్‌కేఆర్ కాలేజీలో, మిగిలినవి ఆయా నియోజకవర్గ ముఖ్య కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సామగ్రిని ఎన్నికల సిబ్బంది అందిస్తారు.

282 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో 282 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. 1,463 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, చల్లటి నీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. వీల్‌చైర్లు అందుబాటులో ఉంచుతున్నారు.

24/7 పనిచేసేలా.. ఎన్నికల పోలింగ్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తినా పరిష్కరించేలా 24 గంటలూ పనిచేసేలా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి అధికారులు పర్యవేక్షణ చేస్తారు. పోలింగ్ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. గడువు ముగిసేలోపు క్యూలైన్లలో ఉండే ఓటర్లకూ అవకాశం కల్పిస్తారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరి సహకారం కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ కోరారు.

బీజేపీది డబుల్ ఫెయిల్యూర్ సర్కార్

భీమవరం: కేంద్రంలోని బీజేపీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, డబుల్ ఫెయిల్యూర్ సర్కారని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఎద్దేవా చేశారు. ఏపీకి అన్యాయం చేస్తున్న బీజేపీ పంచన టీడీపీ, జనసేన చేరడం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భీమవరంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, వ్యవస్థలను నాశనం చేస్తున్నారని పవన్ మాట్లాడుతున్నారని వాటి గురించి ఆయనకేం తెలుసని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేస్తున్నా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేయలేకపోయినా, రైల్వే జోన్ ఇవ్వకపోయినా ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు. మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కేబీఆర్ నాయుడు పాల్గొన్నారు.

ప్రచార పర్వం

ఫ్యాన్ జోరు.. ప్రచార హోరు

- ముగిసిన ప్రచార పర్వం
- నియోజకవర్గాల్లో హోరెత్తిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల, నేతల ప్రచారం
- మోటార్ సైకిళ్ల ర్యాలీలు, ఇంటింటా ప్రచారాలతో ప్రజలతో మమేకం



విస్సాకోడేరులో ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల

సార్వత్రిక ఎన్నికలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. కొద్దిరోజులుగా ముమ్మరంగా సాగిన ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. చివరి రోజు శనివారం అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు. పలుచోట్ల భారీ ర్యాలీలు నిర్వహించారు. అభ్యర్థులకు మద్దతుగా వారి మద్దతుదారులు ఇంటింటా ప్రచారాలు చేశారు. ప్రత్యర్థులతో పోలిస్తే వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష, వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలతో ఐదేళ్లుగా ప్రజల మధ్యనే ఉండటం ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు బాగా కలిసొచ్చింది. స్థానికుల నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు అపూర్వ స్పందన లభించింది. – సాక్షి, భీమవరం



నరసాపురం : నరసాపురం మార్కెట్‌లో ఓ వ్యక్తితో కరచాలనం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు



తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు విజయాన్ని కోరుతూ మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈలి నాని



పాలకొల్లు అర్బన్ : శివదేవుని చిక్కాలలో ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



భీమవరం అర్బన్ : భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా పెదగరువులో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు



ఆకివీడు : ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజుకు మద్దతుగా సమతానగర్‌లో ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు



తణుకు టౌన్ : తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు గెలుపు కోరుతూ ముద్దాపురంలో ప్రచారం చేస్తున్న కారుమూరి కోడలు కీర్తి, నేతలు

స్టేట్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నీ ప్రారంభం

భీమవరం: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలు అనసూయ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపం కార్యదర్శి మెంటే పార్థసారథి ప్రారంభించి మాట్లాడుతూ చెస్ ఆడటం వల్ల మేధా శక్తిని పెంపొందించుకోవడానికి దోహదపడుతుందన్నారు. జిల్లాలోని అనేకమంది చదరంగం క్రీడపై ఉత్సాహం కనబరుస్తున్నారని, వారికి తల్లి దండ్రుల ప్రోత్సాహం అవసరమన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు జాతీయ స్థాయిలో భీమవరానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని పార్థసారథి కోరారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదాసు కిషోర్ మాట్లాడుతూ పోటీల్లో 200 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో గెలుపొందిన 20 మంది విజేతలు జూన్ 4వ తేదీ నుంచి ఐదు రోజులపాటు భీమవరంలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఓపెన్ ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ పోటీలకు ఎంపికవుతారన్నారు. అనసూయ చెస్ అకాడమీ, జిల్లా చదరంగం అసోసియేషన్ నిర్వహణలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మైలాపురి మురళీ, ఏలూరు జిల్లా చదరంగం అసోసియేషన్ కార్యదర్శి శిరిగినీడి కోటేశ్వరరావు, పెదపాటి రవిప్రసాద్, మాదాసు రవికుమార్, చీఫ్ ఆర్బిటర్ జీవీ కుమార్, అల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.



భీమవరంలో స్టేట్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పార్థసారథి

ప్రజలను మోసగించిన బీజేపీకి బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

భీమవరం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేంద్రం ఇవ్వకపోవడం వల్లనే రాష్ట్రాదాయం మూలనపడి పరిశ్రమలు రావడం లేదని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి వ్యవస్థాపకుడు చలసాని శ్రీనివాస్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం భీమవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నమ్మించి తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. ఇటువంటి తరుణంలో ఆంధ్రుల ఆత్మగౌరవానికి, దగాకోరులకు మధ్య జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో నిజాయతీపరులకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టేవారిని గెలిపించాలన్నారు. నమ్మించి ద్రోహం చేసిన వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలని, విజ్ఞతతో ఓటెయ్యాలని కోరారు.

టీడీపీ, జనసేనకు ఝలక్

తాడేపల్లిగూడెం : నియోజకవర్గంలోని సుమారు 500 మంది టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్లు, మహిళలు, వంద మంది యువకులు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సమక్షంలో శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. కొట్టు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి కొట్టు తెలిపారు.

గుడాల గోపి సమక్షంలో..

పాలకొల్లు అర్బన్ : వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం పట్టణంలోని రాజీవ్‌నగర్‌కి చెందిన సుమారు 20 కుటుంబాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు గోపి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి గోపి పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి దేవ రాజేష్‌కుమార్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మహిళకు పార్టీ కండువా వేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని



పాలకొల్లులో గుడాల గోపి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

క్లుప్తంగా

సీఎంను కలిసిన వడ్డి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన అప్పడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురాంనాయుడు

తాడేపల్లిగూడెం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కైకలూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆక్వా రైతులకు ప్రభుత్వం అందజేసిన సంక్షేమాలు, రాయితీల పట్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పట్ల రైతులు సానుకూలంగా ఉన్నారని, వారి మద్దతు సంపూర్ణంగా వైఎస్సార్ సీపీకి ఉందని వడ్డి సీఎంకు చెప్పారన్నారు. ముందు ముందు ఆక్వా రంగానికి మరింత లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చారని రఘురాం చెప్పారు.

లక్ష్మీనారాయణస్వామికి అష్టోత్తర పూజలు



లక్ష్మీనారాయణస్వామికి అష్టోత్తర పూజలు చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని టూ టౌన్‌లోని రామచంద్రరావుపేట కృష్ణయోగ ధ్యాన మందిరంలోని లక్ష్మీనారాయణ స్వామికి వార్షికోత్సవం సందర్భంగా శనివారం వేద పండితులు మర్ల సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో హవనం, గణపతిపూజ, నవగ్రహ మండపారాధన, ఇతర పూజలు అనంతరం శ్రీ లక్ష్మీనారాయణస్వామికి అష్టోత్తర పూజలు, హోమం, విశేష పూజలు జరిగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలను మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్‌రాజు పర్యవేక్షించారు.

గోదావరి ఏలూరు కాలువకు అడ్డుకట్ట



గోదావరి ఏలూరు కాలువకు అడ్డుకట్ట వేసిన చిత్రం

తాడేపల్లిగూడెం: గోదావరి ఏలూరు కాలువకు పట్టణంలోని జువ్వలపాలెం వద్ద అడ్డుకట్ట వేశారు. శుక్రవారం కాలువలు కట్టేసిన నేపథ్యంలో పట్టణంలో తాగునీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ఈ చర్యలను తీసుకున్నట్టు కమిషనర్, మున్సిపల్ ఈఈ ఈ.మురళీకృష్ణ తెలిపారు. అడ్డుకట్ట వేసిన ప్రాంతం నుంచి రావాటర్ పంపింగ్ స్టేషన్ నుంచి పంపుల చెరువు సమీపంలోని హెడ్ వాటర్ వర్క్స్ వద్దకు నీటిని చేర్చి, శుద్ధి చేసిన అనంతరం పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తారు. రెండు పూటలా పట్టణంలో నీటిని సరఫరా చేయడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు తెలిపారు.

కొట్టు విజయం కోరుతూ ఈలి భారీ ర్యాలీ



తాడేపల్లిగూడెంలో ప్రచారం చేస్తున్న ఈలినాని

తాడేపల్లిగూడెం: డిప్యూటీసీఎం , దేవదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ విజయం కోరుతూ మాజీ ఎమ్మెల్యే ఈలినాని ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. వన్ టౌన్ నుంచి టూ టౌన్ వరకు తీన్‌మారు వాయిద్యాల నడుమ ఉత్సాహంతో మహిళలతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ర్యాలీ సాగింది. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి

భీమవరం(ప్రకాశం చౌక్): కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నరసాపురం పార్లమెంటు నియోజవర్గనికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా శనివారం క్షుణంగా పరిశీలన చేసి, పలు సూచనలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ప్రచారంలో చేసే ఖర్చులను షాడో బృందాలు, ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు.

గూడెంలో ఫ్యాన్ గాలి జోరు

- రసవత్తరంగా మారిన రాజకీయం
- కొట్టుతో జతకట్టిన హేమాహేమీలు
- ఓటమి భయంతో వణుకుతున్న కూటమి



తాడేపల్లిగూడెంలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ఏకమైన హేమాహేమీలు

తాడేపల్లిగూడెం : సార్వత్రిక ఎన్నికల్లో గూడెం నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారింది. గూడెంలో ఉన్న మహామహులంతా కొట్టుతో జతకట్టడంతో ఇక్కడ ఫ్యాన్ గాలి బలంగా వీస్తోంది. దీంతో ప్రత్యర్థి కూటమి గింగిరాలు తిరుగుతోంది. నియోజకర్గంలో ఎప్పటినుంచో ఉన్న హేమాహేమీలంతా వైఎస్సార్ సీపీలో చేరడంతో కూటమి అభ్యర్థికి గుండెల్లో దడ పట్టుకుంది. దీంతో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, దేవదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన మరోసారి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆయన తరఫున ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, పసల కనక సుందరరావు పార్టీ విజయం కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నారు.

హేమాహేమీలంతా ఏకమై...

అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. అప్పడా చైర్మన్‌గా సీఎం ఉండగా, ఆ తర్వాత స్థానమైన వైస్ చైర్మన్‌గా రఘురాంను నియమించడమే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ఆయన ప్రస్తుత ఎన్నికల్లో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొట్టు సత్యనారాయణను, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం నుంచి గూడూరి ఉమాబాలను గెలిపించేందుకు దగ్గరుండి మరీ కృషి చేస్తున్నారు. ప్రచారంలో అత్యంత చురుగ్గా పాల్గొంటూ, పార్టీలో అంతర్గత సమన్వయం సాధించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. అభ్యర్థి కొట్టుకు వెన్నంటే ఉంటున్నారు. తాడేపల్లిగూడెం రాజకీయాల్లో ఈలి కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉంది. ఈలి నాని ఒకసారి ఎమ్మెల్యేగా చేశారు. మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ఇటీవల సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ప్రస్తుతం కొట్టు సత్యనారాయణ విజయానికి ఆయన అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నారు. ఇక రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన పసల కనక సుందరరావు పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విశేష గుర్తింపు ఉన్న ఆయన కొట్టు సత్యనారాయణ ద్వారా సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన నాటి నుంచి కొట్టుకు తోడుగా ఉంటూ ఆయన విజయం కోసం శ్రమిస్తున్నారు. ఇలా నలుగురు రాజకీయ దిగ్గజాలైన హేమాహేమీలు ఒకవైపు జట్టు కట్టడంతో వీరంతా వైఎస్సార్ సీపీ విన్నింగ్ టీమ్‌గా అందరూ భావిస్తున్నారు. వీరే కాకుండా పట్టణ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ మున్సిపల్ కౌన్సిలర్లుగా, వైస్ చైర్మన్లుగా పదవులు నిర్వహించి ఆయా ప్రాంతాల్లో మంచి పట్టు కలిగిన యెగ్గిన నాగబాబు, కిలాడి ప్రసాద్, మారిశెట్టి సుబ్బారావు లాంటి ముఖ్య నాయకులు వైఎస్సార్ సీపీలో చేరడం శుభ పరిణామంగా భావిస్తున్నారు. ఆర్యవైశ్య ప్రముఖులైన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గమిని సుబ్బారావు, చలంచర్ల మురళి, హరి, మహిళా నాయకురాలు మల్లిపూడి కనకదుర్గాదేవి వంటి నాయకులు కూడా పార్టీలో చేరి కొట్టు సత్యనారాయణ విజయం కోసం కృషి చేస్తున్నారు. మరోవైపు కూటమిలో చూస్తే ఇలాంటి గుర్తింపు పొందిన నాయకులు గాని, రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వారు గాని, ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగినవారు గాని లేకపోవడం కూటమి శ్రేణుల్లో గుబులు పుట్టిస్తోంది.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి



తణుకు సజ్జాపురంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి కారుమూరి కోడలు కీర్తి



తణుకులో ఇంటింట ప్రచారం చేస్తున్న కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు

తణుకు అర్బన్ : తణుకు సజ్జాపురంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు కోడలు కీర్తి పాల్గొన్నారు. అపార్టుమెంట్స్, మల్లికాసుల ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేస్తేనే పేదవర్గాలకు సంక్షేమం అందుతుందని, 1వ తేదీన ఇంటి గుమ్మంలోకి పింఛను రావాలన్నా ఫ్యాను గుర్తుపైనే ఓటేయాలని పిలుపునిచ్చారు. నిత్యం అందుబాటులో ఉండే మంత్రి కారుమూరికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనక దుర్గ, కాపు సంఘ అధ్యక్షుడు వంటెద్దు ఈశ్వరప్రసాద్, కుడుపూడి చంద్రరావు, ఝాన్సీ లారెన్స్, అడ్డాల రామకృష్ణ, పుల్లెపు సూర్యచంద్రరావు, యడ్లపల్లి సురేంద్ర, పంపన సూరిబాబు, తాటిపర్తి వాసు, ఓజీఆర్ రెడ్డి, వై.రామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

తణుకు టౌన్: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి ఓటర్లందరూ ఓట్లేసి గెలిపించాలని మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. శనివారం తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విజయం కోరుతూ ఆయన కోడలు కీర్తి ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ముద్దాపురంలో గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలలను ఫ్యాను గుర్తులపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, ఎంపీటీసీ కె కృష్ణవేణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు టీ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు సైదు త్రిమూర్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులను కలసి ఓట్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికలలో తణుకు ఎమ్మెల్యే మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, నరసాపురం ఎంపీ గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠ, ఎంపీటీసీ కాళ్ల సన్యాసిరావు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తేతలిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ తేతలి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, కోట స్వామీజీ, దారం శ్రీను, భూపతిరాజు రామకృష్ణంరాజు, వలవల కిషోర్, భీమచంద్రరావు, దాసరి అనంద్, తదితరులు పాల్గొన్నారు. దువ్వలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. గ్రామ సర్పంచ్ అడ్డాబాబు, ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల కృష్ణ, సొసైటీ అధ్యక్షుడు జేకే రాజు, పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ జిల్లా శాలివాహన సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు తణుకు పట్టణం, పరిసర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

అప్పట్లో..ద్విశాసనసభగా...



తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం నియోజకవర్గం అంటే ప్రస్తుతం తాడేపల్లిగూడెం పట్టణం, తాడేపల్లిగూడెం మండలం, పెంటపాడు మండలం ఇదీ ముఖ చిత్రం .1952లో గూడెం మొత్తం మూడు నియోజకవర్గాలుగా ఉండేది. నియోజకవర్గాల విస్తీర్ణం ఎక్కువగా ఉండేది. గూడెం నియోజకవర్గం అంటే చింతలపూడి వరకు ఉండేది. పెంటపాడు నియోజకవర్గం, అలంపురం నియోజకవర్గం కూడా ఉండేది. తాడేపల్లిగూడెం ద్విశాసనసభా నియోజకవర్గంగా ఉండేది.

అలంపురం నియోజకవర్గం

ప్రస్తుతం పెంటపాడు మండలంలో ఒక గ్రామంగా ఉన్న అలంపురం 1952లో నియోజకవర్గంగా ఉండేది. అప్పట్లో ఈ నియోజకవర్గంలో 63,050 మంది ఓటర్లు ఉండేవారు. ఒకే ఒక్కసారి అదే ఏడాదిలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో 46వేల 480 ఓట్లు చెల్లగా కళాప్రపూర్ణ పసల సూర్యచంద్రరావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన టీఎస్.మూర్తి మీద కిసాన్ మజ్దూర్ పార్టీ (కేఎంపీపీ) తరఫున సూర్యచంద్రరావు పోటీ చేశారు. సూర్యచంద్రరావుకు 24,807 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి మూర్తికి 17662 ఓట్లు వచ్చాయి. విజేతగా పసల నిలిచారు. తర్వాత ఈ నియోజకవర్గం లేదు.

పెంటపాడు నియోజకవర్గం

1955, 1962 ఎన్నికలలో పెంటపాడు కూడా ఒక నియోజకవర్గంగా ఉండేది. 1955 ఎన్నికలలో ఇక్కడ 64,784 మంది ఓటర్లుగా ఉన్నారు. తర్వాత ఈ నియోజకవర్గం లేదు.

తాడేపల్లిగూడెం ద్విశాసనసభా నియోజకవర్గం అంటే

గూడెం నియోజకవర్గం 1952లో ఏర్పడింది. 1955లో ద్విశాసనసభా నియోజకవర్గంగా ఉండేది. అప్పట్లో ఈ నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండేవారు. 1962నుంచి గూడెం శాసన సభా స్థానంగా మారింది. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో నియోజకవర్గరూపం మారింది.

63 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ప్రత్యేక బలగాలు

తాడేపల్లిగూడెం : నియోజకవర్గంలో 63 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 209 ఉండగా, వాటిలో గతం మాదిరి సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక అనే విభజనం చేయకుండా 2019 ఎన్నికల తర్వాత నియోజకవర్గం పరిధిలో ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరిగిన సంఘటనలు, వివాదాలు, 2022–23 మధ్య జాతరలు, ఉత్సవాల సందర్భాలలో చోటు చేసుకున్న ఘటనలు, ఘర్షణలను పరిగణనలోకి తీసుకొని 63 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. వీటిలో వెబ్‌క్యాస్టింగ్ చేస్తారు. దీనికి అనుకూలంగా లేని పీఎస్‌లలో వీడియోగ్రఫీ చేస్తారు. నియోజకవర్గాన్ని 18 సెక్టార్లుగా విభజించారు. 18 రూట్‌లను ఏర్పాటుచేశారు. 18 మంది రూట్ ఆఫీసర్లు, 18 మంది సెక్టారు ఆఫీసర్లతో పాటు, ఇద్దరిని రిజర్వ్‌లో ఉంచారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లతో పాటు, ఈవీఎం, వీవీ ప్యాడ్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ స్టేషన్లకు అదనంగా రెండు ఈవీఎంలు రెండు, వీవీ ప్యాడ్లు మూడు, అదనంగా రిజర్వ్‌లో ఉంచారు. 500 మంది పీఓలు, 500 మంది ఓపీఓలు,ఓటరు స్లిప్‌ల పరిశీలన, వేళ్లపై ఇంకు వేయడం వంటి పనుల కోసం సచివాలయాలలో పనిచేసే 926 మందిని ఓపీఓలుగా నియమించారు. పోలింగ్‌కు సమయం సమీపించిన తరుణంలో నియోజకవర్గ సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో తనిఖీలను ముమ్మరం చేశారు.

ప్రగతిపథంలో తాడేపల్లిగూడెం

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి
- వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతున్న గూడెం పట్టణం



తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. తాడేపల్లి అనే ఇంటిపేరుగల వ్యక్తులు ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడటంతో వారి పేరుమీదుగా తాడేపల్లిగూడెం గ్రామం ఏర్పడింది. 1928 నుంచి 1958 వరకు గ్రామ పంచాయతీగా ఉంది. 1958లో ఫస్ట్ గ్రేడ్ మున్సిపాల్టీగా ఏర్పడింది. 2010లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపాల్టీ స్థాయికి చేరింది. స్వాతంత్ర్య సమరంలో క్రియాశీలక భూమిక పోషించిన పసల కృష్ణమూర్తి, పసల అంజలక్ష్మి, ప్రత్తి శేషయ్య, కార్మికోద్యమ నాయకుడు మండలపర్తి కపర్ది వంటి వారు ఉద్యమాలలో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ ఈ ప్రాంతానికి రెండు సార్లు వచ్చారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రాజకీయ పరంగా కూడా ఘనమైన చరిత్ర ఉంది. ఇక్కడ ఓటర్లు ఎప్పుడూ విలక్షణమైన తీర్పునిస్తారు. రేలంగి దగ్గరనుంచి కృష్ణవంశీ వరకు ఎందరినో సినీ పరిశ్రమకు పంపింది.

నియోజకవర్గ ప్రత్యేకత

తాడేపల్లిగూడెం నియోజకవర్గం వ్యాపారానికి పెట్టిందిపేరు. దేశవ్యాప్తంగా వాణిజ్యంలో ఖ్యాతి గడించింది. నూనెలు, అపరాలు, నూక మిల్లులు, రైస్ మిల్లులు, అపరాలు, బెల్లం, ఉల్లిపాయల వ్యాపారంలో పేరుగాంచింది. రైలు, రోడ్డు, జలరవాణా మార్గంలో వ్యాపారం చేసిన చరిత్ర ఉంది. లారీ పరిశ్రమకు విజయవాడ తర్వాత స్థానం పట్టణానికి ఉంది. కొన్ని వ్యాపారాలు వికేంద్రీకరణ జరిగినా, ఉల్లిపాయల గుత్త వ్యాపారాన్ని ఇక్కడ శాసిస్తున్నారు.

పారిశ్రామిక ప్రగతి

పెంటపాడు మండలం ప్రత్తిపాడులో ఫుడ్‌ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో శ్రీనివాస స్పిన్నింగ్ మిల్లు వంటివి ఉన్నాయి. ఈ రెండు పరిశ్రమలు రెండువేల మందికి ఉపాధి కలిగిస్తున్నాయి. జాతీయ ఉన్నత విద్యాసంస్థ నిట్, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఇక్కడ ఉన్నాయి. 2014లో బీజేపి తరఫున గెలిచిన పైడికొండల మాణిక్యాలరావు దేవదాయశాఖా మంత్రిగా పనిచేశారు. 2019లో వైఎస్సార్ సీపీ తరఫున గెలిచిన కొట్టు సత్యనారాయణ డిప్యూటీ సీఎంగా, దేవదాయశాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ నియోజకవర్గం నుంచి ఈ ముగ్గురు కూడా దేవాదాయశాఖ మంత్రులుగా పనిచేయడం విశేషం.

రెండు దఫాల్లో గణనీయమైన అభివృద్ధి

కొట్టు సత్యనారాయణ ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన సందర్భంలో సుమారు రూ.700 కోట్ల అభివృద్ధి పనులుచేశారు. 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో అన్ని వర్గాలకు సేవలను చేరువ చేసేలా నిర్మాణాలు చేపట్టారు. రూ.36 కోట్ల వ్యయంతో నాలుగులైన్ల రహదారిని పెంటపాడు నుంచి వెంకట్రామన్నగూడెం వరకు నిర్మించారు. గూడెం టూటౌన్‌లో రూ.200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ స్కీమ్‌ను మంజూరు చేయించారు. రూ.120 కోట్ల విలువైన రహదారుల నిర్మాణాలు జరిగాయి. ప్రాంతీయ చిన్న పిల్లల ఆసుపత్రి మంజూరైంది. పట్టణంగా ఉన్న గూడెం ప్రాంతం రెవెన్యూ డివిజన్ స్థాయికి ఎదిగింది. ఆర్‌డీఓ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాలు ఇక్కడకువచ్చాయి. జిల్లా కోర్టు వచ్చింది. ఫార్మసీ కళాశాల హాస్టలు భవనాలు వచ్చాయి. తాగునీటిసమస్య పరిష్కా రం కోసం రెండోవేసవి జలాశయం పనులు రూ.32 కోట్లతో సాగుతున్నాయి. నిర్మాణాలపైనే కాకుండా సంక్షేమ పథకాల కోసం ఐదేళ్లలో రూ.1030 కోట్లను వెచ్చించారు.

భూమి కౌలుకు టెండరు - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, దేవదాయ ధర్మదాయ శాఖ, తణుకు డివిజన్ పరిధిలోని ఈ క్రింద పేర్కొనబడిన దేవాలయ భూములకు కౌలు టెండరు - కమ్ - బహిరంగ వేలం పాటలు శ్రీయుత తనిఖీదారు, తణుకు వారి సమక్షమున కౌలుకు వేలం నిర్వహించబడును.

క్ర. సం.	దేవస్థానం పేరు	భూమి ఉన్న గ్రామం	పల్లం మెరక	సర్వే నెం.	ప్లాట్	యం.సెం.	కౌలు కాలపరిమితి	పాటజరుగు ప్రదేశం, తేది
1.	శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానం, కంతేరు గ్రా॥ ఇరగవరం మం॥	కంతేరు	పల్లం	19 40	3	8.88	2024–25 to 2026–27	31.5.2024 ఉ.గం. 9.00లకు సదరు ఆలయం వద్ద
2.	శ్రీసోమేశ్వర స్వామి వారి దేవస్థానం, కంతేరు గ్రా॥ ఇరగవరం మం॥	కంతేరు	పల్లం	15	1	5.78	2024–25 to 2026–27	31.5.2024 ఉ.గం. 10.00లకు సదరు ఆలయం వద్ద
3.	శ్రీరామేశ్వర స్వామి వారి దేవస్థానం, కాకిలేరు గ్రా॥ ఇరగవరం మం॥	కాకిలేరు	పల్లం	130 132	8	10.41	2024–25 to 2026–27	01.6.2024 సా.గం. 4.00లకు సదరు ఆలయం వద్ద
4.	శ్రీవిశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం, కొత్తపాడు గ్రా॥ ఇరగవరం మం॥	కొత్తపాడు [illegible]	పల్లం పల్లం	8/2 700	2 1	5.82 4.90	2024–25 to 2026–27	01.6.2024 ఉ.గం. 9.00లకు సదరు ఆలయం వద్ద

పాటషరతులు : 1)పాటలో పాల్గొనువారు యకరం. 1కి రూ.2,000/-లు ప్రథమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. 2) పాటలో పాల్గొనువారు వారి స్థితిగతులను తెలుపుతూ సాల్వెన్సీ ధృవపత్రము లేక వ్యవసాయ భూములు దస్తావేజులు గాని యిచ్చి తగు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. 3)ఒక సం॥రం॥నగదు శిస్తు అడ్వాన్స్‌గా చెల్లించే నిర్ణయం. 4) మిగిలిన పాటషరతులు కార్యాలయము వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

తేది : 10.5.2024 కొత్తపాడు, గ్రూపుదేవస్థానములు

ఇట్లు : పి.మహేశ్వరరావు
కార్యనిర్వహణాధికారి.



ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్లు చేయించుకుని ఆరోగ్యంగా ఉన్న రేవాడ శ్రీనివాస్, నాగమణి దంపతులు

మా ఊపిరి జగన్

చావు అంచుల వరకు వెళ్లిన ఎందరో పేదలకు ఊపిరి పోసింది వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం. అనారోగ్యంతో బాధపడుతూ.. ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా ఉండడంతో సతమతమవుతున్న ఎన్నో పేద కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి ప్రాణాలు నిలబెట్టారు దివంగత నేత వైఎస్సార్, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. వారి చలవతోనే తాము బతికి బట్ట కట్టామని చెబుతున్నారు భీమడోలు అరుంధతీకాలనీకి చెందిన రేవాడ శ్రీనివాస్, నాగమణి దంపతులు. ఆనాడు వారు అనుభవించిన కష్టాలు శ్రీనివాస్ మాటల్లోనే...

– భీమడోలు

మాది నిరుపేద కుటుంబం. పాత సామగ్రి కొనుగోలు చేస్తూ ముగ్గు అమ్ముకుని జీవిస్తుంటాం. మాకు ఇద్దరు కుమార్తెలు రమణ, రమాదేవి. వెన్నుపూస దెబ్బతినడంతో నా భార్య నాగమణి మంచానికి పరిమితమైంది. వైద్యం కోసం లక్షలు ఖర్చవుతుందన్నారు. కడుబీదరికంలో ఉన్న మాకు ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఆ సమయంలో ఆరోగ్యశ్రీ పథకం మమ్మల్ని ఆదుకుంది. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రూ.4 లక్షలతో వెన్నుపూస ఆపరేషన్ చేయించగలిగాం. దాంతో తన ఆరోగ్యం కుదుటపడింది. 2019లో నాకు గుండెలోని నాలుగు వాల్వ్‌లు మూసుకుపోయాయి. చావు అంచుల్లోకి వెళ్లాను. మనసున్న మారాజు మా జగనన్న పాలనలో రూ.5 లక్షలతో ఆధునిక వైద్యం చేయించుకోగలిగాను. మా దంపతులు ఇద్దరం బతికిబట్టకటామంటే ఆరోగ్యశ్రీ పథకం. ఇవికాక జగనన్న ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకాలతో మేం ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కాం. దీనితో మా కుటుంబాలు ఆర్థికంగా నిలబడ్డాయి. మాకు ప్రాణభిక్ష పెట్టిన వైఎస్సార్, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మేం జీవించి ఉన్నంతకాలం మరవలేం. వారి స్ఫూర్తితో ఏటా వేసవిలో రాష్ట్రీయ రహదారి పాత ఆసుపత్రి వద్ద మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వందలాది మంది దాహార్తి తీర్చుతున్నాను.

జగన్ నీడలో.. జనం చల్లగా

ప్రభుత్వ పథకాల కోసం ఎవ్వరి కాళ్లు మొక్కాల్సిన పనిలేదు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అగత్యం అంతకన్నా లేదు. కులం చూడలేదు.. మతం పట్టించుకోలేదు.. వేరే పార్టీలు అని పక్కన పెట్టలేదు. అర్హత ఉంటే చాలు ఇంటింటికీ సంక్షేమ నవరత్నాలు అందించాడు. ఎవ్వరికీ లంచాలు కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా నేరుగా మా బ్యాంక్ ఖాతాలకే సంక్షేమ లబ్ధి అందజేశాడు. ఇంతకంటే ఇంకేం కావాలి. జగన్ నీడలో జనం చల్లగా బతుకుతున్నారయ్యా.. అంటున్నారు కైకలూరు సీఎం సభకు వచ్చిన ప్రజలు. జగన్ పాలనలో హాయిగా ఉన్నాం.. మళ్లీ ఆయన్నే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటాం అని చెబుతున్నారు.

– కైకలూరు/కలిదిండి/మండవల్లి/ముదినేపల్లి



సక్రమంగా సంక్షేమ పథకాలు



మాకు సకాలంలో సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయి. ఎమ్మెల్యే డీఎన్నార్ సైతం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మా బాగోగులు చూసుకుంటున్నారు. ఇలా ఏ ప్రభుత్వంలోనూ మాకు మేలు జరగలేదు. ఎవరైనా మంచి చేసే వారి వెనుకే నడుస్తారు. మేము కూడా జగన్ వెంటనే నడుస్తాము.

– ఎం బుజ్జిబాబు, తాడినాడ, కలిదిండి మండలం

మహిళా సంక్షేమం జగన్‌తోనే సాధ్యం



మహిళల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించి, మమ్మల్ని ఆర్థికంగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మద్దతుగా నిలబడతాం. ఎక్కడికీ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన నాయకుడికే అండగా ఉంటాం. మహిళా సంక్షేమం జగన్‌తోనే సాధ్యం అవుతుందని మా నమ్మకం. అందుకని జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా రావాలి.

– కె. సంపూర్ణమ్మ, గొల్లగూడెం, కలిదిండి మండలం

మాకు సీఎంగా జగనే కావాలి



ఎల్లప్పుడూ న్యాయం మాత్రమే గెలుస్తుంది. నిజాయితీగా ఉండే జగనన్న మాత్రమే గెలుస్తారు. మాకు ఇళ్ల స్థలం ఇచ్చి కట్టుకోవడానికి రూ.1.80 లక్షలు సాయం చేశారు. ఇప్పుడు జగనన్న పుణ్యమా అంటూ మాకు ఒక గూడు ఏర్పడింది. అమ్మ ఒడి, డ్వాక్రా రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల ద్వారా మా కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందింది. మా ఇంటాయనకు ఒకటో తేదీ పొద్దున్నే వలంటీర్ వచ్చి రూ.3 వేలు పింఛన్ ఇస్తుంది. గత రెండు నెలలుగా ఆ డబ్బులను తీసుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాం. మాకు సీఎంగా జగనే కావాలి.

– వై.లత, కోరుకొల్లు, కలిదిండి మండలం

పేదల పాలిట పెన్నిధి



పేదల జీవితాలు మారాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. మేము ఇప్పుడు ఒక స్థాయిలో ఉన్నాము అంటే.. అది ఆయన చలవే. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18 వేలు అందేవి, రుణమాఫీ జరిగింది. అదేవిధంగా మా వారికి పింఛన్ అందుతుంది. జగన్ నవరత్నాలు ప్రవేశపెట్టి పేదల పాలిట పెన్నిధిగా నిలిచారు.

– వీ నాగరత్నం, లోకమూడి, మండవల్లి మండలం

జగనన్న మా కల నిజం చేశారు



కొన్నేళ్లుగా అద్దె ఇంటిలో ఉంటున్నాం. ఇన్నేళ్లకు జగనన్న సొంత ఇంటి కలను నిజం చేశారు. పల్లెవాడలో పట్టా అందుకోనుండడం ఆనందంగా ఉంది. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం. నాకు చేయూత ద్వారా రూ.18 వేలు లబ్ధి పొందాను. అలాగే మా మామయ్యకు పింఛన్ కూడా ప్రతి నెలా ఉదయాన్నే వలంటీర్ రూ.3 వేలు అందించేవారు. నా బిడ్డకు అమ్మ ఒడి అందింది. నాకు డ్వాక్రాలో రుణమాఫీ కూడా జరిగింది. మాలాంటి పేదలకు దేవుడిచ్చిన వరం జగన్. మా జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.

– జీ శాంతి, పల్లెవాడ, కైకలూరు మండలం

జగనన్నకే మా మద్దతు



ముఖ్యమంత్రి జగనన్న హయాంలో నా కుటుంబం ఎన్నో ప్రయోజనాలు పొందింది. ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్న నాకు ఏటా రూ.10 వేలతో పాటు నా తల్లికి పింఛన్, నా కుమారుడికి అమ్మ ఒడి, నా భార్యకి రుణమాఫీ జరగడంతో ఆర్థిక ప్రయోజనాలు పొందాము. దీనితో జీవితాంతం కుటుంబమంతా జగనన్నకు మద్దతు పలుకుతాం.

– కూకటి కిరణ్, తక్కెళ్ళపాడు, మండవల్లి మండలం

జగన్ రుణం తీర్చుకుంటాం



ప్రతి నెలా ఒకటో తేదీనే తెల్లవారుజామున వృద్ధాప్య పింఛన్ వలంటీర్లు ఇంటికి తీసుకువచ్చి అందించారు. నాలాంటి వృద్ధుల పాలిట జగనన్న దేవుడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రేపటి ఎన్నికల్లో నాలాంటి వృద్ధులంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకుంటాం.

– ఎస్ సీతారావమ్మ, గోపవరం, కైకలూరు మండలం

అణగారిన వర్గాలకూ సామాజిక భద్రత



మాలాంటి అణగారిన వర్గాల కోసం జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మా కుటుంబాల్లో వెలుగులు నింపారు. జగనన్న హయాంలోనే మాలాంటి వారికి ఆర్థిక భద్రతతో పాటు సామాజిక భద్రత ఏర్పడింది. రేపటి ఎన్నికల్లో జగన్‌కు భారీ విజయాన్ని చేకూర్చేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం.

– ఇజ్జేటి గణేష్, కాకరవాడ, ముదినేపల్లి మండలం

బాబు మాటలు నమ్మం



ప్రతి నెలా రూ.3 వేలు చొప్పున మా బిడ్డ జగనన్న క్రమం తప్పకుండా ఇంటివద్దే పింఛను అందిస్తున్నాడు. చంద్రబాబు నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తానని చెబుతున్నవి మాయమాటలు. వాటిని ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మేది లేదు. రేపటి ఎన్నికల్లో నాలాంటి వృద్ధులంతా జగన్‌బాబుకే అండగా నిలబడతాం.

– బొడ్డు బాయమ్మ, గోపవరం, కైకలూరు మండలం

జగనన్న రుణం తీర్చుకుంటాం



ముఖ్యమంత్రి జగనన్న వల్ల నాకుటుంబానికి ఎంతో మేలు జరిగింది. ఆటో డ్రైవర్‌గా ఉన్న నా భర్తకు ప్రతి ఏటా రూ.10 వేలతో పాటు నాకు డ్వాక్రా రుణం మాఫీ అయ్యింది. మా అబ్బాయికి అమ్మ ఒడి పథకం వర్తించింది. ఇన్ని రకాలుగా ఆదుకుంటున్న జగనన్నకు తప్ప మరెవరికీ ఓటు వేసేదిలేదు.

– బెండా కీర్తన, పల్లెవాడ, కైకలూరు మండలం

పేదల ఇంట సంక్షేమ సిరులు

- ఒక్కో పేద కుటుంబానికి రెండు, మూడుకు పైనే పథకాల లబ్ధి
- అక్రమాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ
- ఐదేళ్లలో మెరుగుపడిన ప్రజల జీవనప్రమాణాలు
- మళ్లీ జగనే కావాలంటున్న పేదవర్గాలు

డీబీటీ రూపంలో
34,89,446
మందికి
రూ. 10,002.5
కోట్ల లబ్ధి

నాన్ డీబీటీ ద్వారా
17,23,890
మందికి
రూ. 1362.07
కోట్ల లబ్ధి

సాక్షి, భీమవరం

పేదల అభ్యున్నతి ధ్యేయంగా ఐదేళ్ల పాలనలో సంక్షేమానికి జగన్ సర్కార్ పెద్దపీట వేసింది. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా.. పేదరికమే ప్రామాణికంగా అట్టడుగు స్థాయికి ప్రభుత్వ పథకాలను చేరవేసింది. ఏటా సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేస్తూ పేదలకు భరోసా కల్పించారు సీఎం వైఎస్ జగన్‌మోహరరెడ్డి. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు వారి ద్వారా ప్రతి ఇంటికీ నేరుగా సంక్షేమ పథకాలు అందజేశారు. అవ్వాతాతలకు, వికలాంగులకు ఇంటికే పింఛన్ అందించారు. రైతు భరోసా అందించి అన్నదాతలకు పెట్టుబడి సాయం చేశారు. రుణమాఫీతో డ్వాక్రా మహిళా సంఘాలను ఆదుకున్నారు. అమ్మ ఒడి అందజేసి పిల్లల చదువును ప్రోత్సహించారు. ఇళ్ల మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చారు. ఇంకా చేయూత, చేదోడు, వాహనమిత్ర వంటి తదితర పథకాలు అందజేసి పేదలకు నేనున్నానని భరోసా కల్పించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో 34,89,446 మందికి రూ. 10,002.5 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా 17,23,890 మందికి రూ.1362.07 కోట్ల సంక్షేమ లబ్ధి అందజేశారంటే ఆయనకు ప్రజల సంక్షేమంపై ఎంతటి శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

మరోపక్క పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారు. చికిత్సలు 1,059 నుంచి 3,257కు పెంచారు. జిల్లాలోని 30 ప్రైవేట్, 42 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐదేళ్లలో 2,05,785 మందికి రూ.436.32 కోట్ల విలువైన వైద్యసేవలతో పాటు వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం కింద 94,308 మందికి రూ.53 కోట్లు సాయం అందజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అనారోగ్య సమస్యలున్న వారిని గుర్తించారు. వైద్య శిబిరాల ద్వారా నాలుగు లక్షల మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా వైద్య చరిత్రలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు సీఎం జగన్. గ్రామీణ ప్రజలు మండల కేంద్రాలు, పట్టణాలకు వెళ్లాల్సిన పనిలేకుండా నాణ్యమైన వైద్యాన్ని ఇంటి వద్దనే అందిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, బీపీ, షుగర్, కేన్సర్ ఇతర దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి క్రమం తప్పకుండా వైద్యం అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డారు. జిల్లాలోని 41 పీహెచ్‌సీల పరిధిలో 4,86,911 మంది రోగులకు ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది వారి గ్రామాలకే వెళ్లి వైద్యసేవలు అందించారు. పేదల సంక్షేమం కోసం ఇంతలా పనిచేసిన వారు లేరని, అందుకే మళ్లీ మాకు జగనే కావాలని, ఆయన్నే మళ్లీ సీఎం చేసుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు.

పాలన పగ్గాలు చేపట్టిన తొలి ఏడాది నుంచే నవరత్న పథకాలు అమలుల్లోకి తెచ్చారు సీఎం జగన్. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు తీసుకురావడం ద్వారా దళారులు, అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారుల గడప చెంతకే చేరవేశారు. ఏటా సంక్షేమ క్యాలెండర్‌లో ప్రకటించిన నిర్ణీత రోజున ఆయా పథకాలను అమలుచేయడం గమనార్హం. వివిధ పథకాల ద్వారా ఐదేళ్లు క్రమం తప్పకుండా పేదలకు ఆర్థిక తోడ్పాటు అందించారు. ఒక్కో కుటుంబానికి రెండు మూడుకు పైగా ప్రభుత్వ పథకాల ద్వారా లక్షల్లో ప్రభుత్వ సాయం అందింది. ఆర్థిక అవసరాలు తీరి వారి జీవన ప్రమాణాలను ఎంతో మెరుగుపడేందుకు ఈ పథకాలు దోహదపడ్డాయి.

సంక్షేమ పథకాలే అండ



నా భర్త రెండేళ్ల క్రితం చనిపోయారు. ముగ్గురు పిల్లలు కాగా అందరికి వివాహాలయ్యాయి. జగన్ బాబు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే అండగా నిలిచాయి. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.17500 అందుతున్నాయి. రైతు భరోసా వస్తుంది. ఆసరా పథకంలో డ్వాక్రా రుణమాఫీ కూడా వచ్చింది.

– కొల్లాబత్తుల శ్యామల, మట్టపర్రు

గతంలో ఇంత మంచి చూడలేదు



నాకు వైఎస్సార్ చేయూత, రుణమాఫీ, రైతుభరోసా పథకాల ద్వారా మేలు జరిగింది. గతంలో ఏ ప్రభుత్వంలోను మాకు ఇన్ని పథకాలు అందలేదు. మాట ఇచ్చినట్టుగానే జగనన్న అన్ని పథకాలు అమలుచేశారు. ప్రభుత్వ కార్యాయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా వలంటీర్లే ఇంటికి వచ్చి ఇస్తున్నారు.

– గుబ్బల కనకదుర్గ, పోడూరు

ఈ ప్రభుత్వంలో మేలు జరిగింది



ఈ ప్రభుత్వంలో పేదలకు అన్ని విధాలా మంచి మేలు జరిగింది. ముఖ్యంగా మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేయడం వలన మహిళలకు సామాజిక భద్రత ఏర్పడింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. మళ్లీ జగన్ సర్ సీఎం కావడం ఖాయం.

– షేక్ గౌసియా బేగం, తాడేపల్లిగూడెం

పరిపాలన గొప్పగా ఉంది



నా వయసు 73 ఏళ్లు. గతంలో అనేక ప్రభుత్వాలను చూశాను. పేదల కోసం ఇంతలా ఆలోచించిన సీఎం ఎవరూ లేరు. వృద్ధులు పింఛన్ కోసం వెళ్లాల్సిన పనిలేకుండా ఇంటికి తీసుకువచ్చి ఇవ్వడం గొప్పగా ఉంది. రెండు నెలలుగా మళ్లీ పాతరోజులు గుర్తుకువచ్చాయి.

– కాలి జార్జి, యాల్లవాని గరువు



పచ్చని వాతావరణంతో చూడచక్కగా ఉన్న రామగుండం పార్కు

పాలకొల్లులో ప్రగతి ఘనం

వైఎస్సార్ సీపీ పాలనలో పాలకొల్లు ప్రగతి పథంలో పయనిస్తోంది. మంచినీటి సమస్య, వంద పడకల ఆస్పత్రి, పార్కుల సుందరీకరణ, శ్మశానవాటిక అభివృద్ధి, అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తిచేయడం.. ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ అభివృద్ధిని కూడా తానే చేశానంటూ ఎమ్మెల్యే నిమ్మల గొప్పలు చెప్పకుంటూ కరపత్రాలను సైతం పంపిణీ చేస్తుండడంతో ప్రజలు నవ్వుకుంటున్నారు.

– పాలకొల్లు సెంట్రల్



ప్రారంభోత్సవం అయిన నూతన ఫిల్టర్ బెడ్



ఆహ్లాదకరంగా పచ్చని వాతావరణంలో ఉన్న హిందూ శ్మశాన వాటిక



అబ్దుల్ కలాం పార్కులో వాకింగ్ ట్రాక్



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి



ఏపీజే అబ్దుల్ కలాం పార్కు